ప్రజాశక్తి
ఆదివారం 29 డిసెంబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం

ప్రజాశక్తి-నెల్లూరు :వ్యాపార వాణిజ్య రంగాల ద్వారా ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించే మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు మెప్మా రిసోర్స్ పర్సన్ (ఆర్.పి) సిబ్బంది దోహదపడాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ నందన్ సూచించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళలకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలుపై రెండు బృందాలకు శిక్షణ తరగతులను శనివారం కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నిర్వహించారు. అదనపు కమిషనర్ నందన్ పాల్గొని సిబ్బందికి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మెప్మా వంద రోజుల కార్యక్రమాలు విజయవంతం చేయడంకు, అన్ని విషయాలను అవగాహన చేసుకుని ప్రగతి సాధించాలన్నారు. మెప్మా ద్వారా మహిళల జీవన ఉపాధి మెరుగుపరచి మహిళా పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే ధ్యేయంగా ఆర్పీలు పనిచేయాలని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ. రాధమ్మ ఆకాంక్షించారు. టి.పి.ఆర్.ఓ.బాలకృష్ణ టి.ఈ. లు అంకయ్య, సుధాకర్ ఉన్నారు.

ప్రాజెక్టులు నత్తనడక.. వ్యవసాయం పడక..

వర్షం దాగుడుమూతలు. ఎన్నికలు.. - కొత్త ప్రభుత్వంలో నిధుల కొరత

వ్యవసాయ రంగానికి ఈ ఏడాది పెద్దగా ముందుకుసాగలేదు. ప్రాజెక్టులకు నత్తనడక సాగాయి.. గత వైసిపి ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిధులు ఇవ్వడంతో అలసత్వం ప్రదర్శించాయి... అప్పుడు, ఇప్పుడు ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా రైతాంగానికి పెద్ద నష్టమే జరిగింది. దీనికి తోడు వర్షం దోబూచులాడింది. అల్పపీడం, తుపాన్ అంటూ భయపెట్టినా ఆశించిన స్థాయిలో వర్షాలు కురువలేదు. శ్రీశైలం నుంచి వచ్చిన నీటితోనే సోమశిల, కండలేరుకు నీరు చేరింది. సోమశిల ఆఫ్రాన్ నిర్మాణం చేపడతామని చెప్పినా ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. మద్దతు ధర విషయంలో కాస్త ఉపశమనం ఉన్నప్పటికీ ప్రభుత్వం పెద్దగా ధాన్యం కొనుగోళ్లు చేయలేదు. దళారులు, మిల్లర్లు అందినవరకు దోచుకున్నారు.2024 జిల్లా రైతాంగానికి ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

2024 సంవత్సరం జిల్లా రైతాంగానికి పెద్దగా ప్రయోజనం జరగలేదనే చెప్పాలి. సాగునీటి ఇబ్బందులు తలెత్తడంతో పూర్తిస్థాయిలో సాగు జరగలేదు. ఎన్నికల సీజన్ కావడంతో ప్రభుత్వాలు దీనిపైనే ఎక్కువ శ్రద్ధచూపారు. సోమశిల ప్రాజెక్టు ఆధునికీకరణకు నిధులు ఇవ్వలేదు. వైసిపి ప్రభుత్వం సోమశిల ఆఫ్రాన్ నిర్మాణానికి రూ.120 కోట్లకు టెండర్లు పిలిచారు. రూ.95 కోట్లకు ఫైనల్ చేశారు. నిధులు విడుదల చేయకపోవడంతో సగంలోనే ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయి. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. నిధులు కేటాయించినా ఈ ఏడాది పనులు జరిగే అవకాశం కనిపించలేదు. ఈ ఏడాది ప్రభుత్వం నిర్దేశించిన స్థాయిలో సాగు జరగలేదు. ఈ ఏడాది వరి ధాన్యం ధరలు ఆశించిన స్థాయిలో జరిగాయి. ప్రభుత్వం ప్రవేశాది డికెడిఎ, సివిల్ సప్లయ్, ఎఫ్‌సిఐ ద్వారా ధాన్యం సేకరణ చేయాల్సి ఉంది. రైతు భరోసా కేంద్రాల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తారు. ప్రభుత్వాలు లేవీ బియ్యం మాడ్డే నుంచి స్వీకరించడం లేదు. దీంతో రైస్ మిల్లర్లు, దళారులు బియ్యం కొనుగోలు చేశారు. ఇది రైతులకు కొంత నష్టం జరిగే అంశం. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా వరిసాగు విస్తారంగా సాగుతోంది. ఎరువుల కొరత తీవ్రంగా ఉంది. ప్రభుత్వం చెబుతున్నా బ్లాక్‌మార్కెట్‌లో ఎరువుల విక్రయం జరుగుతోంది. ప్రభుత్వం దీనిని నియంత్రించ చకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. జిరెగేషన్ ప్రాజెక్టులకు, గుర్రపు డెక్క తొలగించడానికి నిధులు కేటాయించక పోవడంతో చివరి పంట వరకు సాగునీరు అందడం లేదు. ఎన్నికలకు ముందు ఐదు నెలలు, ఎన్నికల తరువాత ఐదు నెలలు రైతుల గోడు పట్టించుకోలేదు. ఎన్నికల వేళ రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతు భరోసా, ఇన్‌పుట్ సబ్సిడీ, వంటి పథకాలు అంతంత మాత్రంగానే అమలు జరుగుతున్నాయి.

తడిసిన మినుమ పంటను పరిశీలిస్తున్న అధికారులు

2024 రివ్యూ వ్యవసాయం

వర్షం దోబూచులాట..!

ఖరీఫ్ రైతులు వర్షం కోసం ఈ ఏడాదంతా ఎదురుచూశారు. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్‌లలో భారీ వర్షాలు కురుస్తాయి. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. కేవలం అల్పపీడం, తుపాన్ అంటూ మూడు, నాలుగుసార్లు వర్షాలు కురిశాయి. ఇక్కడ కురిసిన వర్షాలకు పూర్తి స్థాయిలో చెరువులు, నదులు, కాలువల్లోకి నీరు రాలేదు. సోమశిల ప్రాజెక్టులో శ్రీశైలం నుంచి వచ్చిన వర్షమే ఆధారమైంది. కండలేరు, సోమశిల ప్రాజెక్టుల్లో నీరు ఉన్నప్పటికీ మళ్లీ వర్షాలు, వరదలు వస్తాయనే భయం రైతుల్లో ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు నారుమళ్లు, పైర్లు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన విత్తనాల సబ్సిడీ అందలేదనే ఆరోపణలున్నాయి. ఈ ఏడాది ఎన్నికలు సీజన్ కావడంతో రైతులను ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోలేదు.

మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు కిలారి వెంకటేశ్వర్లు

ప్రచార జాతాను జయప్రదం చేయండి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 50 ఏళ్ల పూర్తయిన సందర్భంగా జరుగుతున్న స్వర్ణోత్సవాల్లో భాగంగా ప్రచార జాత ఈనెల 30న సాయంత్రం 5:30 గంటలకు కందుకూరు చేరుకుంటున్న సందర్భంగా ఈ ప్రచార జాతను ఈ ప్రాంత కార్యకర్తలు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యుటిఎఫ్ నాయకులు కోరారు. శనివారం జరిగిన సన్నాహక సమావేశంలో యు.టి.ఎఫ్ గౌరవాధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడారు. జనవరి 5, 6,7, 8 తేదీల్లో కాకినాడలో యు.టి.ఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా జరిగే ప్రచార జాతాల్లో జిల్లాలోని ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం తిరుపతి స్వామి, సంక్షేమ పథక డైరెక్టర్ జి.శ్రీనివాసులు,మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్.వెంకటేశ్వర్లు, జి. మాధవ రావు,ఎం. మాధవ రావు, ఎస్. జాలయ్య, సీనియర్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరరావు ఉన్నారు.

అవుట్ సోర్సింగ్ టీచర్ల సమస్యలను పరిష్కరించండి

ప్రజాశక్తి-నెల్లూరు

గత 45 రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా గిరిజన గురుకులాలలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ టీచర్లు చేస్తున్న సమ్మెను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నగరంలోని స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న స్వతంత్ర పార్కు దగ్గర నిరసన, దర్నా చేపట్టారు. గిరిజన గురుకులం ఔట్సోర్సింగ్ టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కెవి రమణ, నాయకులు కళ్యాణం శ్రీనివాసులు, కష్ణ,సునీల్, కళ్యాణ్, దిల్షాద్, సౌభాగ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వామపక్షాల నాయకులు

అమిత్ షాను తొలగించాల్సిందే..!

30న వామపక్షాల ఆధ్వర్యంలో నిరసనలు

ప్రజాశక్తి- నెల్లూరు

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని వామపక్ష నాయకులు పేర్కొన్నారు. శనివారం నగరంలోని డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్ లో వామపక్ష పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని దేశంలో ప్రతి పౌరుడు గౌరవించాలన్నారు. రాజ్యాంగంపై గౌరవాన్ని మరింత పెంచే బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉందన్నారు. విచక్షణ కోల్పోయి హోం మంత్రి అమిత్ షా మాట్లాడడం అంబేద్కర్‌ను అవమానరచేవిధంగా మాట్లాడటం దారుణమన్నారు. రాజ్యాంగంపై గౌరవం ఉంటే దేశ ప్రధాని నరేంద్రమోడీ వెంటనే హోంమంత్రి అమిత్ షాను మంత్రి వర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 30వ తేదీ జిల్లా వ్యాప్తంగా వామపక్ష పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు చేస్తున్నట్లు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ బిజెపి కేంద్రంలోకి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని లక్ష్యం చేసుకుని రాజ్యాంగాన్ని మార్చాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందన్నారు. బిజెపి పాలకులు అనుసరిస్తున్న విధానాలు దేశానికి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాంబాబు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కును హరించివేస్తుందన్నారు. సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, మంగళం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాసులు సిపిఐ జిల్లా నాయకులు షేక్ షాన్ వాజ్, రమణయ్య, పౌర హక్కుల సంఘం నేతలు ఎల్లంకి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు :

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలుకూరు, జిల్లెలమూడి గ్రామాల్లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా రైతులు కొండూరి సుస్మిత , షేక్ మస్తానమ్మ నిర్మించుకున్న నూతన మినీ గోకులం షెడ్లను శనివారం ఎంఎల్‌శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. తొలుత టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఇంటూరి నాగేశ్వరరావుని గ్రామస్తులు గుర్రం పై ఊరేగిస్తూ ఘన స్వాగతం పలికారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక పాడి రైతుల సంక్షేమ అభివద్ధి చర్యల్లో భాగంగా మినీ గోకులం షెడ్లను నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. మండల అభివద్ధి అధికారి రత్నజ్యోతి, అసిస్టెంట్ పీడీ జె. బాబురావు, మండల పార్టీ అధ్యక్షుడు నార్నె రోశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొద్దులూరి కొండలరావు, పార్టీ నాయకులు యడ్లపల్లి వెంకట నరసింహం, బోయపాటి రమేష్, బెజవాడ శ్రీను, రావెళ్ల వెంకటేశ్వర్లు, ముప్పాల శ్రీనివాసులు ఉన్నారు.

సుందరయ్య కాలనీలో తాగునీటి ఇక్కట్లు..

ట్యాంకర్లు ద్వారా సరఫరా

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :ఓవైపు వర్షాలు, భూగర్భ జలాలు పెరిగినా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం కారణంగా సుందరయ్యకాలనీ, డి బ్లాక్, జాఫువా నగర్ తదితర ప్రాంతాల్లో ప్రజలు తాగునీటి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. నిత్యం పైప్‌లైన్‌ను పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. కొద్ది రోజులుగా అధికారులు పట్టించుకోకపోవడంతో పైప్‌లైన్ బ్లాక్ అయిపోయాయి. నీరు వదిలినా కుళాయిల్లో నీరు రావడం లేదు. ఈ ప్రాంతంలో అత్యధిక మంది ప్రజలు మున్సిపల్ వాటర్‌పైనే ఆధారపడి ఉన్నారు. వారం రోజుల నుంచి మునిసిపల్ అదికారులు వాటర్ ట్యాంకర్లు ద్వార నీటి సరఫరా చేస్తున్నారు. వాటర్ ట్యాంకర్ల కోసం ఎదురుచూడాల్సి వస్తుంది. నీటి డ్రమ్ముల్లో పట్టుకొని తాగునీటి అవసరాలు తీర్చుకుం టున్నారు. స్నానాలు, ఇతర అవసరాలకు ఇక్కట్లు పడుతున్నారు. అధికారులు యుద్ధ ప్రాధిపతికన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సుందరయ్య నగర్‌లో ట్యాంకర్లు ద్వారా నీటి సరఫరా చేస్తున్న దృశ్యం

నివాళి అర్పిస్తున్న దృశ్యం

కార్మికుల చిత్రపటాలకు నివాళి

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరుకు చెందిన ఇద్దరు ఆటో కార్మికులు పి బాలకష్ణ, ఎం శ్రీనివాసులు ఇటీవల గుండెపోటుతో మృతిచెందారు. సిఐటియు అనుబంధ ఆటో యూనియన్ వర్కర్స్ యూనియన్‌లో కీలకంగా పనిచేస్తున్న వారిద్దరూ మృతి చెందడంపై మండల సిఐటియు నాయకులు కె వెంకయ్య రామకష్ణయ్య ఆటో యూనియన్ కార్యకర్తలు దిగ్భ్రాంతి చెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా శనివారం బస్టాండ్ సెంటర్లో ఉన్న ఆటో యూనియన్ జండా స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో మతి చెందిన వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నివాళి అర్పించినవారిలో ఆటో యూనియన్ వర్కర్స్ సభ్యులు ఓంకార్, ఎస్‌కె జిలాని, నీజరు, గోపాలు, 20 మంది ఆటో కార్మికులు ఉన్నారు.

చిమిడిదిపాడులో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని చిమిడిదిపాడులో ఆ గ్రామ సర్పంచ్ చిత్తారు హైమావతి, చిత్తారు మల్లికార్జున ఆధ్వర్యంలో గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గ్రామంలో విష జ్వరాలు ప్రబల కుండా గ్రామంలో మొత్తం బ్లీచింగ్ చల్లించారు. గ్రామంలో ఉన్న బావుల్లో బ్లీచింగ్ వేసి క్లోరినేషన్ చేయించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఆ గ్రామ సర్పంచ్ వైద్య సిబ్బందిని కోరుతున్నారు. పారిశుధ్య నిర్వహణపై సర్పంచ్ చిత్తారు హైమావతి, చిత్తారు మల్లికార్జున చొరవను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

కొత్తపేటలో వైద్యసేవలు

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :వైద్యాధికారి డాక్టర్ మారుతీరావు ఆధ్వర్యంలో మండలంలోని కొత్తపటేలో వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరం వచ్చిన వారిని గుర్తించి రక్తనమూనాలు సేకరించారు. ఇళ్ళలో దోమల లార్వాలను గుర్తించారు. జ్వరాలు రాకుండా ఉండాలంటే గ్రామంలో పారిశుధ్య పనులు మెరుగుడేం దుకు గ్రామ నాయకులకు అవగాహన కల్పించారు. రెండు బృందాలుగా వైద్య సిబ్బంది ప్రజలకు వైద్యసేవలందించారు. మెడికల్ ఆఫీసర్ గారు, భాస్కరరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ విజయచంద్, పంచా యతీ సిబ్బంది, మల్లికార్జున్, సెక్రటరీ రాజేష్, విజయలక్ష్మి, ప్రితి %మీనా,%గ్రామ నాయకులు జాజుల కొండయ్య ఉన్నారు.

'మాలకొండ'లో ఇంటూరి

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మండలంలోని మాలకొండలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని శనివారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అధికారులు, వేదపండితులు ఆయనకు స్వాగతం పలికారుఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, కాకుమాని హర్ష, మోహన్ ఉన్నారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించొచ్చు..

ప్రజాశక్తి-నెల్లూరు :ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ జిల్లాలోని అన్ని విద్యుత్ బిల్లులు వసూళ్ల కేంద్రాలు తెరచి ఉంటాయని విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ తెలిపారు, ఈ అవకాశాన్ని వినియోగించుకుని వినియోగదారులు బిల్లులు చెల్లించాలని కోరారు ఎపిఎస్‌పిడిసిఎల్ కస్టమర్ యాప్ ద్వారా ఇంటి నుంచే విద్యుత్ సర్వీసు నెంబర్ ను యాప్ లో రిజిస్టర్ చేసుకుని కూడా బిల్లు చెల్లించవచ్చన్నారు.

రాష్ట్ర మహాసభల జయప్రదం కోరుతూ

సిపిఎం విస్తృత ప్రచారం

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలో 2025 ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో జరగనున్న సిపిఎం రాష్ట్ర 27 వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం నగర కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శనివారం స్థానిక ఆత్మకూరు బస్టాండ్ సెంటర్లో సిపిఎం నగర నాయకులు, కార్యకర్తలు విస్తతంగా కరపత్రాల పంపిణీ చేశారు.ప్రజల కోసం నిరంతరం పోరాడే సిపిఎం మహాసభలను జయప్రదం చేసేందుకు ప్రజలు సహకరించాలని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు,నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగేశ్వరరావు,షేక్.మస్తాన్ బి,ఆటో కార్మిక సంఘం నగర కార్యదర్శి మురళి కోరారు. ఉద్యమాల పురిటిగడ్డ సింహపురిపై సిపిఎం రాష్ట్ర 27వ మహాసభలను 2025 ఫిబ్రవరి 1,2,3 తేదీలలో నిర్వహిస్తున్నా మన్నారు. ఈ మహాసభల్లో భవిష్యత్తులో రాష్ట్రంలో సిపిఎం చేపట్టబోతున్న ప్రజా ఉద్యమాలు, పోరాటాలకు సింహపురి గడ్డపై నుండి రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో భూపోరాటాలు,సామాజిక ఉద్యమాలు, కార్మిక ఉద్యమాలు,ప్రజా ఉద్యమాలు నడిపిన చరిత్ర సిపిఎంకు ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు పి సూర్యనారాయణ, నగర కమిటీ సభ్యులు బిపి. నరసింహ,మూలం ప్రసాద్,శాఖ కార్యదర్శులు ఎస్. అంకయ్య, మట్టిపాటి శ్రీనివాసులు ఆటో కార్మిక సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు పరిహారం చెల్లించాలి : సిపిఎం

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్

గత మూడు రోజుల నుంచి మండలంలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు సంబంధించి రైతులకు పరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని సిపిఎం గుడ్లూరు ఏరియా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. శుక్రవారం నాడు గుడ్లూరు మండలంలోని, చెంచు రెడ్డిపాలెం, బసిరెడ్డి పాలెం, గుడ్లూరు గ్రామాల్లో, దెబ్బతిన్న పత్తి పంట పొలాలను, సిపిఎం ప్రతినిధి బందం సందర్శించింది. ఆ పార్టీ నాయకులు రైతులతో మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, పత్తి పంట మొలకెత్తిందని, ఎందుకు పనికి రాకుండా పోతుందని నాయకుల దృష్టికి తెచ్చారు. ఎకరాకు సుమారుగా రూ. 12500 పెట్టుబడి పెట్టామని, ఆ పెట్టుబడి వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ప్రధానంగా 2000 ఎకరాలలో పత్తి పంట దెబ్బతిన్నది.ఎకరాకు రూ. 50 వేల చొప్పున పెట్టుబడి పెట్టామని, పభుత్వం వెంటనే స్పందించి, దెబ్బతిన్న పంట పొలాలను, వ్యవసాయ అధికారుల చేత సమగ్ర సర్వే చేయించి పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సిపిఎం గుడ్లూరు ఏరియా కమిటీ కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బృందంలో నాయకులు దా మా కష్ణయ్య, పాలకుర్తి నాగేశ్వరరావు, కొప్పోలు నారాయణ, చెంచు రెడ్డిపాలెం రైతులు నరాల నర్సారెడ్డి, పాతపాటి కొండారెడ్డి, యాళ్ల మాల్యాద్రి, నరాల సుబ్బారెడ్డి, పాతపాటి లక్ష్మి రెడ్డి , బసిరెడ్డి పాలెం రైతులు ఆవుల మాలకొండ రెడ్డి, భూమి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఎం పెద రమణారెడ్డి ఉన్నారు.

వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవహిస్తున్న ఏరు

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆ సొసైటీ సభ్యుడు తానికొండ ప్రవీణ్ (శ్రీ వరసిద్ధి వినాయక ఫైర్ వర్క్స్) తండ్రి కీ.శే.తానికొండ వెంకటేశ్వర్లు జయంతి సందర్భంగా సుందరయ్య నగర్ లోని పేద పిల్లలకు నూతన డ్రెస్సులు పంపిణీ చేశారు. కోవూరు రోడ్డు లోని స్వర్ణ స్వయంక్రషి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో ఉన్నవారికి చలికి రగ్గులు పంపిణీ చేశారు. అల్పాహారం అందజేశారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు ఉన్నారు.

మాజీ సర్పంచికి నివాళి

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లురు మండలంలోని పాజెర్లలో ఇటీవల మృతిచెందిన మాజీ సర్పంచ్ వెంకమరాజు దశదిన కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ హాజరయ్యారు. వెంకమరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట మండల నాయకులు వెంకటేశ్వర్లు .తాటి తోటి రాఘవ. ఈర్ల వెంకటేశ్వర్లు. సాంబశివరాజు. విగ్నేష్. రమేష్. కోక శ్రీను ఉన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

నెల్లూరులో..

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్: నగరంలోనిడి విజన్ సరస్వతి నగర్‌లో ఉన్న ఓవెల్ మోడ్రన్ పాఠశాలలోని వనివారం వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. తొలుత ఓవెల్ మోడ్రన్ పాఠశాల ప్రిన్సిపల్ ఇన్‌ఛార్జులు, సైన్స్ ఉపాధ్యాయులు జ్యోతి ప్రజల్వనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సైన్సు ఉపాధ్యాయులు సైన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు సుమారు 400 రకాల నమూనాలను ప్రదర్శించారు. ముఖ్య అతిథులుగా సి.ఎం.డి.ఆర్ వేణు, ప్రిన్సిపల్ ప్రభాకర్ శర్మ, సిఇఒ.ప్రమీల, ఈ.డి. బాలు, ఎ.జీ.ఎం. మహదేవ్ , డి.జి.ఎం. శ్రీనివాసులు, బి.ఎం.ఎ. సుధాకర్ విచ్చేశారు. చైర్మన్ ఆర్ వేణు మాట్లాడారు. ఏ.జీ.ఎం. సునీల్, స్కూల్ ఇంచార్జ్ మల్లికార్జున , ప్రైమరీ ఇంచార్జ్ రమాదేవి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సుప్రజ, సైన్స్ కన్వీనర్ సీమా, కో- కన్వీనర్ రాజేశ్వరి మరియు సైన్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :మండలంలోని బసిరెడ్డి పాలెం గ్రామంలో మండల స్థాయిలో సైన్స్ ఫెయిర్ శనివారం నిర్వహించారు. 8,9,10 తరగతుల విద్యార్థులు ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఎంఇఒ గోవర్ధన్ పాల్గొన్నారు.

గుడ్లూరు రూరల్లో..

మన్మోహన్ సింగ్‌కు నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు :మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మతికి నగర పాలక సంస్థ నివాళు లర్పించింది.శనివారం కార్పొరేషన్ ప్రాంగణంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి మేయర్ స్రవంతి, కమిషనర్ సూర్య తేజ తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, డి.సి.పి పద్మజ, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తులు

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలో వివిద రకాల సేవలందిస్తున్న ఔత్సాహికులు (ప్లంబర్, కార్పెంటర్, ఎలక్ట్రీషియన్, ఏసి, గీజర్, టివి, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్ మరమ్మత్తులు బ్యూటిషియన్ చేసే మహిళలు, పురుషులు) పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ ఇస్తుందని, అర్హత కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలని అదనపు కమిషనర్ వై.ఒ నందన్ ఒక ప్రకటనలో తెలిపారు పూర్తి కవిత సిఎంఎం ఫోన్ నెంబరు 7901311583 , జరీనా సిఎంఎం ఫోన్ నెంబర్ 7901311569 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి -గుడ్లూరు :మండలంలోని మొగుల్లూరు గ్రామ ఫారెస్ట్ పేకాట శిబిరంపై శనివారం ఎస్ఐ వెంకట్రావు ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. పేకాటాడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.వారి నుంచి రూ. 13,490 స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు. మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ వెంకట్రలావు హెచ్చరించారు.

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో శనివారం మండలంలోని నలదలపూరు గ్రామానికి చెందిన కుంచాల కొండమ్మ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ హామీ ఉపాధి పథకంలో పనిచేస్తూ మృతిచెందింది..ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉపాధి హామీ పథకంలో మృతిచెందిన కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 50 వేల ఆర్థిక సాయాన్ని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు వారి కుమారుడు కుంచాల అంకులక్కు అందజేశారు. ఎంజి యన్ఆర్‌జిఎస్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జె. బాబురావు, వలేటివారిపాలెం మండల ఏపీఓ మహేష్, నాయకులు మన్నం కష్ణ, మన్నం ఉమామహేశ్వరరావు ,కంద్రా శీను, బత్తిన కష్ణారావు పాల్గొన్నారు.

క్యాలెండర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో టిడిపి క్యాలెండర్లను శనివారం ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. పట్టణ టిడిపి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పార్టీ నాయకులు ముచ్చు శ్రీనివాసరావు ,వడ్డెళ్ల రవిచంద్ర, ఉన్నం వీరాస్వామి, మురారిశెట్టి సుదీర్, షేక్ రఫీ ,పులి నాగరాజు, శిగా రమేష్ ఉన్నారు.

టిడిపి క్యాలెండర్

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

:ప్రజాశక్తి 2025వ సంవత్సర రంగల క్యాలెండర్‌ను ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఆవిష్కరించారు. ఎంఎల్ఎ తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఆవి ష్కరించారు. కందుకూరు, ఉలవపాడు, గుడ్లూరు రూరల్ ప్రజాశక్తి విలేకర్లు నాదెళ్ల కోటేశ్వరరావు, ఎస్‌కె మీరాసా, కొట్టే వెంకయ్య, సాధు పవన్ కుమార్, ఆర్యవైశ్య సంఘం నాయకులు పబ్బిశెట్టి వరదరాజా, నవ్య శ్రీనివాసరావు ఉన్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి

పాఠశాలలో తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని బిజ్జంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. విద్యార్థుల నమోదుశాతం పెంచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. రాబోవు ఎస్ఎస్‌సి పరీక్షలలో పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను కోరారు. పాఠశాల సమస్యలను విద్యార్థులతో అడిగి తెలుసుకొని వారి నుండి వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, మండల అధ్యక్షులు మూలే పద్మజా వినయ్ రెడ్డి, ఎంపిడిఒ అప్పాజీ, ఎంఇఒ తోట శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు నాయబ్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల శాశ్వత సభ్యత్వం

ప్రజాశక్తి-మర్రిపాడు : విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో శాశ్వత సభ్యత్వం తీసుకున్న రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ పుట్టం బ్రహ్మానంద రెడ్డితో పాటు వనిపెంట సుబ్బారెడ్డి, బిజివేముల సురేంద్రనాథ్ రెడ్డి, వేమూరి సుబ్బారావు, శేషం హజరత్ బాబు యాదవ్, ముప్పాళ్ళ వెంకట్ చౌదరి, ఆవుల పోలు ప్రసాద్ యాదవ్, దువ్వూరు రవికుమార్ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలకు బీమా, పిల్లల చదువులు, ఆర్థికసాయం, నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు వంటి ప్రయోజనాలు పార్టీ అందజేస్తుందన్నారు.

ఆర్‌టిసి చైర్మన్‌కు సన్మానం

ప్రజాశక్తి-కావలి : నెల్లూరు రీజనల్ ఆర్‌టిసి చైర్మన్ ఎస్.సురేష్ రెడ్డిని శనివారం కావలిలో "బిసి ఐక్యత భవన్" అధ్యక్షుడు అద్దంకి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాదరావు స్థానిక ఆర్‌టిసి డిపో మేనేజర్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అద్దంకి ప్రభాకర్ మాట్లాడుతూ కావలి నుంచి పుణ్యక్షేత్రం కొండ బిట్రగుంటకు పది సంవత్సరాల తరువాత పునరుద్ధరణ చేసేందుకు, తొలిసారిగా కావలి విచ్చేసిన ఆర్‌టిసి చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డికి వారు అభినందనలు తెలిపారు. డిపో పరిధిలో మరుగుదొడ్లు అధ్వానంగా ఉండడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని చైర్మన్ దృష్టికి తీసుకుపోతే, వారి వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు.

ఎంఎస్ఎంఇ చైర్మన్‌తో నాయకుల భేటీ

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గం, కావలి జనసేన నేత అళహరి సుధాకర్‌తో కలిసి, మంగళగిరిలోని ఎం.ఎస్.ఎం.ఇ. చైర్మన్ శివ శంకర్‌తో శనివారం భేటీ అయ్యారు. వారు నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాష్ట్ర జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ గౌరవ అధ్యక్షులు, కావలి జనసేన ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ప్రభుత్వ ఆఫీసర్‌గా ఉన్న సమయంలో ఆల్ ఇండియా ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా అలానే మరెన్నో ఆఫీసర్స్ అసోసియేషన్ పదవులు చేసిన అనుభవం ఉన్న వారి సలహాలు, సూచనలు, జనశక్తి ట్రేడ్ యూనియన్‌కు ఎంతో అవసరమన్నారు. ఉపముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో ఒక అపాయింట్‌మెంట్ ఇప్పించాలని యూనియన్ తరపున అళహరి సుధాకర్ వారిని కోరామన్నారు. ఈ సందర్భంగా తమ్మిరెడ్డి శివశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర జనశక్తి విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్‌కు అండగా ఉంటానని తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు తోకల అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బి.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు వై.చంద్రమోహన్, తోట రమేష్, శ్రీరామ్ మల్లికార్జున, రామశంకర్, జాయింట్ సెక్రటరీ ప్రసాద్, పసుపులేటి శ్రీనివాస్, సిహెచ్ నరసింహ రాజు, సి.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ కావలి ఆఫీస్‌లో శనివారం పి.ఎం.పి.ఎస్.ఇ.పై ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ ప్రోగ్రామ్‌నకు జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ సిబ్బంది కిరణ్‌కుమార్ (సిపిఎం), శివ పాల్గొనినారు. వీరు ఇద్దరు మాట్లాడుతూ పి.ఎం.పి.ఎస్.ఇ. ముఖ్య ఉద్దేశం ఒక్కొక్క ఏరియాలో హైరిస్క్‌లో ఉన్న గ్రూప్స్ ఎంత పరిమాణంలో ఉన్నారో అంచనా వేయడం, ఈ మ్యాపింగ్ ద్వారా జనాభాలో హెచ్.ఐ.వి. గుర్తింపు, చికిత్స, నివారణ మొదలైన సేవలను విస్తృత పరచడానికి ప్రభుత్వం తగిన చర్యలను తీసుకుంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో సార్డ్ ప్రాజెక్ట్ మేనేజర్ జె.రూత్ బేనమ్ పాల్గొన్నారు.

రూ.60వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సాంఆశిష ఛారిటబుల్ ట్రస్టు అధినేత, నిత్యాపూజిత కంచి పరమేశ్వరరెడ్డి తన దాతృత్వ సేవలను కొనసాగిస్తు ఆదివారం మున్సిపల్ పరిధిలోని కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేశారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 3వ వార్డుకు చెందిన శ్రీనివాసులు, 14వ వార్డుకు షేక్ షాహిదా, 16వ వార్డుకు చెందిన షేక్ ఖాసీంపీరా, షేక్ ఖాదర్ బాషా, 22వ వార్డుకు చెందిన దివాకం ప్రసాద్, 23వ వార్డుకు చెందిన యేందేటి గోపాలయ్యలు ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులకు ఒక్కో కుటుంబానికి రూ.10వేల వంతున మొత్తం రూ.60వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందుకున్న కుటుంబసభ్యులు కంచి పరమేశ్వరరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఆయనవెంట ట్రస్టు సభ్యులు రాంభల్ల ప్రసాద్ రెడ్డి, అల్లోల నరసింహారెడ్డి తదితరులున్నారు.

ఎంపిడిఒపై దాడి దారుణం

ప్రజాశక్తి-కలిగిరి : అన్నమయ్య జిల్లా గాలివీడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జవహర్ బాబుపై దాడిని ఖండిస్తూ, శనివారం కలిగిరి ఎం.పి.డి.ఒ. కార్యాలయం ఎదుట ఎంపిడిఒ శ్రీదేవి ఆధ్వర్యంలో సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధుల్లో ఎంపిడిఒపై దాడి హేయమన్నారు. ఈ దాడిపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పందించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో బాధితులను రక్షించి, నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీకి సర్వంసిద్ధం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ప్రభుత్వ ఆదేశం ప్రకారం ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు డిసెంబర్ 2024 నెలకు సంబంధించి 31వ తేదీన పంపిణీ చేస్తున్నట్లు ఎంపిడిఒ ప్రసన్నకుమారి తెలిపారు. మండలంలో డిసెంబర్‌కు సంబంధించి 4942 పెన్షన్లకు గాను రూ.2,13,31,000 సచివాలయాల ఖాతాలకు విడుదలైనట్లు ఆమె తెలిపారు.

సైబర్ నేరాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-సంగం : మండలంలోని గాంధీజన సంఘం జడ్పీ హైస్కూల్‌లో సైబర్ నేరాలు, సాంఘిక దుర్గుణ నియంత్రణపై శనివారం ఎస్ఐ రాజేష్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈవ్‌టీజింగ్, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి వారికి అవగాహన కల్పించారు. లోన్‌యాప్స్‌పై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆదేవిధంగా నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

ముదివర్తిలో రెవెన్యూ సదస్సు

ప్రజాశక్తి-విడవలూరు : రెవెన్యూ సదస్సులను ముదివర్తి గ్రామ సచివాలయంలో శనివారం తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామ ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రెవెన్యూ సదస్సులో సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో శనివారం రైతులకు వేరుశనగ పంటపై అవగాహన కల్పించి మంచి దిగుబడి సాధించాలని అగ్రికల్చర్ అధికారి సుజాత తెలియజేశారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించాలంటే రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కృష్ణయ్య, గ్రామస్తులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

30న వామపక్షాల నిరసన

ప్రజాశక్తి-కావలి

కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా అంబేద్కర్ గురించి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా 30వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎం.ఎల్)పార్టీల నాయకులు సమావేశమై మాట్లాడుతూ ఇటీవల ముగిసిన పార్లమెంటు సమావేశాల్లో డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్‌షా అవమానకరమైన వ్యాఖ్యలు చేస్తూ, అంబేద్కర్‌ను అభిమానించే వారిని ఎగతాళి చేస్తూ, అంబేద్కర్ జపం చేయడం ఫ్యాషన్‌గా మారిందనీ, ఆ జపమేదో దేవుడిని తలుచుకుంటే స్వర్గమన్నా వచ్చేదంటూ అత్యంత అవమానకర వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఈ వ్యాఖ్యలను దేశం యావత్తు ఖండించి, దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అయినా అమిత్‌షా,

మాట్లాడుతున్న వామపక్షాల నాయకులు

ప్రధాని మోడీ ఏమీ పట్టనట్టే ఉన్నారని తెలిపారు. పైపెచ్చు ప్రధాని మోడీ, అమిత్ షా వ్యాఖ్యలను సమర్థిస్తూ మాట్లాడుతున్నారని తెలిపారు. రాజ్యాంగం గురించి పార్లమెంటులో చర్చ జరుగుతుండగా, ఆ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అవమానించడమంటే, రాజ్యాంగాన్నే అవమానించడం అని, పరోక్షంగా రాజ్యాంగాన్ని కూడా తిరస్కరించడమే అవుతుందన్నారు. మోడీ సర్కార్ ఓ రాజ్యాంగం గురించి నిత్యం జపం చేస్తూ, మరోవైపు అదే రాజ్యాంగానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలోనే వామపక్షపార్టీలు డిసెంబర్ 22న సమావేశమై అమిత్‌షా వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత నివ్వక్తం చేస్తూ, నిరసన కార్యక్రమాలు చేయాలని నిర్ణయించాయని తెలిపారు. దానిలో భాగంగా 30న దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నామని తెలిపారు. దేశవ్యాప్త నిరసనలో భాగంగా డిసెంబర్ 30వ తేదీ సాయంత్రం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపడుతున్నట్లు వామపక్ష నాయకులు తెలియజేశారు. సమావేశంలో సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య, కృష్ణ, పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కరవది భాస్కర్, సిపిఐ ఎంఎల్ నాయకులు ఎల్.లక్ష్మీరెడ్డి, స్త్రీ విముక్తి సంఘటన నాయకులు ఎల్.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి నిధులివ్వాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

స్థానిక ఎంపిడిఒ కార్యాలయ భవన మరమ్మతులకు జిల్లా పరిషత్ నిధులను మంజూరు చేయాలని ఎంపిపి మూలే పద్మజ వినయ్ రెడ్డి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆనం అరుణమ్మను కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆనం అరుణమ్మ ఉదయగిరి పర్యటలో భాగంగా శిథిలావస్థకు చేరిన కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిపి నూతన భవన నిర్మాణ మరమ్మతులకు కొంత మండల గ్రాంట్‌తో పాటు జిల్లా నిధులు కేటాయిస్తే భవనం వినియోగంలోకి వస్తుందని విన్నవించుకున్నారు. ఈ విషయంపై జెడ్‌పి ఛైర్మన్ సానుకూలంగా స్పందించి ఆహ్లాదకర వాతావరణంలో ఉన్న ఈ భవనంపై నిర్మాణ పనులను చేయించి నూతన భవన నిర్మాణం పూర్తి చేయడానికి తనవంతు సహచరులు ఉంటాయని కావాల్సిన గ్రాంట్‌ను శాంక్షన్ చేయించి త్వరలోనే పనులను చేపట్టేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ అప్పాజీ, జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, ఎంపిపి మూలె పద్మజా వినయ్ రెడ్డి, సర్పంచ్ సామ్రాజ్యం, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతి, మస్తానీ, అంబటి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ స్వాతి

మర్రిపాడులో పశు వైద్యశిబిరం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని కదిరినేనిపల్లి గ్రామంలో శనివారం యానిమల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ మేరకు డాక్టర్ గురు జయంతి (ఎడి) డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో 67బర్రెలు, 31గొర్రెలు, 9మేకలకు వైద్య పరీక్షలు చేశారు. అందులోభాగంగా ముఖ్యంగా బర్రెలలో పాలు ఉత్పత్తులు పెరగడానికి, డీవార్మింగ్, గాలికుంటు టీకాలు, దూడలకు నులిపురుగులు పరీక్షలు, ఎదకు రావడానికి పరీక్షలు, గర్భకోశ సంబంధిత వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి వాటికి తగిన మందులు ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ ఎడి గురుజయంతి, డాక్టర్ శ్వేత, పి సి నాగార్జున, లైవ్ లిస్టేక్ అసిస్టెంట్ పెంచలరావు, ఎహెచ్ఎ నరసింహా, ఎ హెచ్ ఎ రామక్రిష్ణ, ఎ హెచ్ ఎ బాలాజీ,ఎ హెచ్ ఎ వెంకటేశ్వర్లు, ఎ హెచ్ ఎ శ్రీకాంత్, ఎ హెచ్ ఎ మోహన్ క్రిష్ణ, ఒఎస్ శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ నరసింహారావు, యువిఎఎస్ కమిటీ సభ్యులు, అంథోని, సుబ్బరాజు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



రిటైర్డ్ ఉద్యోగికి సన్మానం

ప్రజాశక్తి-అల్లూరు

మండలంలోని పరిధిలోని రామకృష్ణ జూనియర్ కళాశాలలో గత 34యేళ్లుగా హైస్కూల్ విభాగంలో సోషల్ సబ్జెక్ట్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించిన ముమ్మా గంగిరెడ్డికి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహ ఉద్యోగులు మాట్లాడుతూ ఆయన అనేకమంది పేద విద్యార్థులను హక్కును చేర్చుకొని వారితో మమేకమై వారి అవసరాలు తీర్చి చదువుకు ఆటంకం లేకుండా చూసేవారని తెలియజేశారు. అనంతరం ఉపాధ్యాయునికి వారి సతీమణికి శాలువాలు పూలదండలతో సన్మాన కార్యక్రమాన్ని సిబ్బందితో పాటు గ్రామస్తులు విద్యార్థులు పూర్వ విద్యార్థులందరూ రావడంతో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డి, శ్రీధర్ రెడ్డి, మేడా కృష్ణారెడ్డి, బండి శ్రీనివాసులు, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించుకుందాం..

ప్రజాశక్తి - ఉదయగిరి

మండలంలో నెలకొన్న సమస్యలను కలిసికట్టుగా పరిష్కరించుకొందామని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని స్త్రీశక్తి భవనంలో మండల సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు మూలే పద్మజావినయ్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభించారు. మొదటిగా భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఉదయగిరి మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి హాజరైనందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లాలోని అన్ని మండలాలకు జిల్లా ప్రజా పరిషత్ 15వ ఆర్థిక సంఘం, జిల్లా పరిషత్ సాధారణ నిధుల ద్వారా మండలాలలో అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు విడుదల చేశామని, అదేవిధంగా ఉదయగిరి మండలానికి జిల్లా ప్రజాపరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 09 పనులకు రూ.41 లక్షలు జిల్లా ప్రజా పరిషత్ సాధారణ నిధుల నుంచి 25 పనుల కోసం రూ.64 లక్షల 20 వేలను మంజూరు చేశామన్నారు. అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు మండలంలోని ప్రజా ప్రతినిధులను తప్పక ఆహ్వానించి, వారి భాగస్వామ్యంతో ప్రగతి పథములో ముందుకు తీసుకెళ్లాలని మండలస్థాయి అధికారులను కోరారు. అన్ని శాఖల గ్రామస్థాయి మండల స్థాయి అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు సకాలంలో త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్థానిక జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు మండల అధ్యక్షురాలు మూలే పద్మజావినయ్ రెడ్డి మండల అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని వారికి అభినందనలు తెలియజేశారు. జిల్లా ప్రజా పరిషత్ తరఫున ఉదయగిరి మండల అభివృద్ధి కోసం జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్‌గా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. రానున్న పరీక్షల్లో విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి వారి పాఠశాలలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా సర్పంచ్ ఎంపిటిసిలు అడిగిన సమస్యలకు సమాధానాలు చెప్పకపోవడంపై, అధికారుల నిర్లక్ష్య ధోరణిపై ఆమె మండిపడ్డారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మను సర్పంచులు ఎంపిటిసిలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ అప్పాజీ, మండల ఉపాధ్యక్షులు మట్ల శాంతి, గుండుపల్లి మాలకొండయ్య చౌదరి, అన్ని శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

కొండ బిట్రగుంటకు ప్రత్యేక బస్ సర్వీస్

ప్రజాశక్తి-కావలి

బిలకూట క్షేత్రం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి ప్రతి శనివారం వెళ్లే ప్రత్యేక బస్సును నెల్లూరు ఆర్‌టిసి రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శనివారం కావలి ఆర్టీసీ బస్టాండ్ నుంచి కొండ బిట్రగుంటకు ఆర్‌టిసి బస్సు సర్వీసును ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే భక్తుల విజ్ఞప్తి మేరకు ప్రతి శుక్రవారం జొన్నవాడకు కూడా బస్సు సర్వీసును ప్రారంభిస్తామని తెలిపారు. బిజెపి పట్టణ శాఖ వినతి మేరకు కావలి ఆర్‌టిసి నుంచి సి.ఆర్.పాలెం బస్సును పునరుద్ధరిస్తామని తెలిపారు. కావలి ఆర్‌టిసి బస్టాండును అభివృద్ధి పథంలో నడుపుతామని తెలిపారు. ప్రతి శనివారం కొండ బిట్రగుంట బస్సు సర్వీస్ ఏర్పాటును భక్తులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆర్‌టిసి మేనేజర్, డిప్యూటీ మేనేజర్, వారి సిబ్బంది పాల్గొన్నారు. బిజెపి కావలి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్, ఆంచి పాక కమల, వెంకట రంగారెడ్డి, సి వి సి సత్యం, పాతపాటి రమణారెడ్డి, బెల్లంకొండ మాల్యాద్రి, పల్లపు చిట్టిబాబు, అమరా వెంకట సుబ్బారావు,వ ంద కిరణ్ కుమార్, సవీంద్ర, గుడిపల్లి ప్రసన్నకుమార్ కోడూరు మురళీకృష్ణ, పంది వెంకట మేఘనాథ్, దేవుండ్ల రాకేష్, మేదరమెట్ల మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవాసంస్థ అధినేత డాక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు భవానీల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం తెల్లవారుజామున కావలి పట్టణంలో రోడ్డుపై నిద్రిస్తున్న నిరుపేదలకు, రైల్వేస్టేషన్, బస్టాండులలో చలికి వణుకుతూ పడుకొని ఉన్నవారిని గుర్తించి దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా సింహాద్రి భవానిలు మాట్లాడుతూ తమ 25వ సంవత్సర వివాహ వార్షికోత్సవం సందర్భంగా నిరాశ్రయులకు దుప్పట్లు ఇచ్చి వారి దీవెనలు తీసుకున్నామని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ఆదరణ కేంద్రం ద్వారా ఎంతోమంది అనాథలకు సేవలు అదించామన్నారు. తమకు ఇటువంటి అవకాశం కల్పించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లి టోల్‌ప్లాజా వద్ద ఎస్ఐ శ్రీనివాసరావు శనివారం వాహనాల తనిఖీలు చేపట్టారు. వాహనాలకు సరైన పత్రాలు, ఓవర్ లోడ్‌తో వెళ్తున్న వాహనాలకు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడ్డ వాహనదారులకు జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని అదేవిధంగా కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైవేలపై గేదెల వల్ల ప్రమాదాలు జరిగితే సంబంధిత గేదెల యజమానులపై చర్యలు తీసుకుంటామన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-సంగం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సౌత్ ఇండియన్ సైన్స్ ఫెస్టివల్‌లో భాగంగా శనివారం ప్రధానోపాధ్యాయులు బుజ్జయ్య పాఠశాలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సైన్స్ మ్యూజియం క్యూరేటర్ సుబ్రహ్మణ్యం పాల్గొని వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు పలు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసక్తికరంగా తిలకించారు. విద్యార్థులు సృజనాత్మకత ఉట్టిపడేలా తన మేధస్సును పదునుపెట్టి ప్రయోగాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ ఇఇని కలిసిన సాగునీటి సంఘాల అధ్యక్షులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు సాగునీటి సభ్యులు ఇరిగేషన్ శాఖ ఇఇ వెంకటేశ్వర్లును శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సాగునీటి సంఘం చైర్మన్ మాదాల మస్తాన్‌నాయుడు మాట్లాడుతూ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి దేశాలతో ఆత్మకూరు చెరువు అభివృద్ధికి కృషి చేద్దామని జలవనరుల శాఖ అధికారులకు తెలిపారు. ఆత్మకూరు చెరువు నీటి సామర్థ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. రెండు పంటలకు, చివర ఎకరానికి కూడా నీరు అందించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఇఇ, సాగునీటి సంఘం సభ్యులను టిడిపి నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మండల అధ్యక్షులు సుంకర పెంచలచౌదరి, ప్రధాన కార్యదర్శి కేత విజయభాస్కర్ రెడ్డి, తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, చిట్టమూరు వెంకటేశ్వరరెడ్డి, 2వ వార్డు కౌన్సిలర్ శివకోటారెడ్డి, లక్ష్మిశెట్టి మాధవ్ ఉన్నారు. కార్యక్రమంలో నూతన కమిటీ చైర్మన్ మాదాల మస్తాన్ నాయుడు, వైస్‌చైర్మన్ డేగ పెంచల్ రెడ్డి, కమిటీ సభ్యులు చిట్టమూరి వెంకిరెడ్డి, నూరుపాడు నరసింహారెడ్డి, లక్ష్మీశెట్టి సుమలత పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని గుడిపాడు పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న వారిపై ఎస్ఐ సైదులు, వారి సిబ్బంది మెరుపుదాడులు చేసి పేకాట ఆడుతున్న ఒక వ్యక్తిని పట్టుకొన్నారు. వారి దగ్గర నుంచి రూ.15 వేలను, 2 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకోగా, అక్కడ ఆడుతున్న ముగ్గురు పరారీలో ఉన్నారు.

పొగ మంచుతో అవస్థలు..

ప్రజాశక్తి-వరికుంటపాడు

దట్టమైన పొగ మంచుతో ఉన్న రోడ్డు

వరికుంట పాడు మండలంలో శనివారం దట్టమైన పొగమంచు ఆవరించింది. పొలాలు, రోడ్లను సైతం కప్పేసింది. దాంతో రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ఎక్కడ ప్రమాదాలు జరుగుతాయో అని ఆందోళనకు గురయ్యారు. ఉదయం 8 గంటల సమయంలో కూడా మంచు ఆవరించడంతో వాహనదారులు లైట్లు వేసుకుని లైట్లు వెలుగులో ప్రయాణాలు సాగించారు. అదే లైట్లు వేయడంలో నిర్లక్ష్యం చేస్తే ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం బలంగా ఉంది. ఇటీవల దాదాపుగా 20 రోజుల నుంచి కొద్దిపాటి వర్షంతో పొలాల్లో పంటలు పాక్షికంగా దెబ్బతినగా ఈ మంచు కాస్త పంట చేతికొచ్చే పంట కోత దశ మినుముకు సైతం ఇబ్బంది కలిగిస్తుంది. మంచు ప్రభావంతో చలిగాలులు సైతం ఎక్కువగా వేస్తుండడంతో ఇళ్లల్లో నుంచి బయటకు రావడం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటల కోసం పొలాల వద్దకు వెళ్లే కాపలాదారుల సైతం మంచుతో ఇబ్బంది పడుతున్నారు.

పట్టువీడని గిరిజన గురుకులం టీచర్లు

ప్రజాశక్తి-నెల్లూరు

గిరిజన గురుకులాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న టీచర్లు తమ న్యాయమైన వేతన సమస్యకు ప్రభుత్వం పరిష్కారం చూపించాలని కోరుతూ గడిచిన నెల రోజుల నుంచి అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. తరగతి గదులను వీడి తమ గళాన్ని ప్రభుత్వానికి పలు రకాలుగా వినిపిస్తున్నా రాష్ట్ర విద్యాశాఖ తన మొండి పట్టును వీడకున్నది. పది పరీక్షల సమయం దగ్గర పడుతున్న కొద్దీ గిరిజన గురుకులాల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా భయాందోళనలకు గురవుతున్నారు. టీచర్లు తమ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఆందోళన చేస్తున్న నేపథ్యంలో సిలబస్ పూర్తి కాకపోవడంతో తమ పిల్లలు ఏ విధంగా పరీక్షలు రాస్తారో అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గిరిజన గురుకులాల్లో అవుట్‌సోర్సింగ్ విధానం రద్దు చేసి ఆ విధానంలో పనిచేస్తున్న టీచ్చర్లను కాంట్రాక్టు పద్ధతిలోకి మార్పు చేయాలని, వేతన సరవణ చేసి తరగతి గదులకు వారిని పంపే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉమ్మడి జిల్లాలో రైతులు వరిపంట సాగుబడి చేసుకొనేందుకు నాట్లు నాటుకోవడం, పొలాల్లో ఎరువులు చల్లుకోవడంలో నిమగ్నమైఉన్నారు. అయితే రైతులు ఆశించిన రీతిలో పంట దిగుబడికోసం ఎరువులు కోసం సొసైటీలకు వెళ్తే అక్కడ యూరియా కొరత ఎర్పడటంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొన్న చోట్ల అధిక ధరలకు యూరియా కొనుగోలు చేయాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడుతుంది. వరిపంట సాగుబడి చేసేందుకు కావాల్సినంత నీరు అందుబాటులో ఉన్నప్పటికీ పంట సాగుబడి చేసే సమయంలో వాడుకోవాల్సిన, వినియోగించాల్సిన ఎరువులు పంపిణీ చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందంటూ రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఫిబ్రవరిలో మూడురోజుల పాటు నగరంలో నిర్వహించనున్న సిపిఎం రాష్ట్ర 27వ మహాసభల నిర్వహణకు ఆ పార్టీ శ్రేణులు విరాళాల సేకరణలో నిమగ్నమై ఉన్నాయి. ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు తమవంతు సహాయ సహకారాలు అందజేయాలంటూ ప్రజలకు పిలుపు నిస్తున్నారు. నీటిసంఘాల ఎన్నికల్లో అధికార పార్టీ తన ఆధిక్యతను చాటుకుంది. ఇదిలా ఉంటే జికా వైరస్ జిల్లా వాసులను కలవరపాటుకు గురి చేసింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి 22మంది నుంచి రక్త నమూనాలను సేకరించి పూణే ప్రాంతంలోని ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించింది. ల్యాబ్‌లో నిర్వహించిన పరీక్షలు ఫలితాలు నెగటివ్‌గా రావడంతో జిల్లా ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

వీక్షణం

In the Court of the III Addl. Junior Civil Judge : Nellore

E.A.No. 4 / 2024

E.P.No.118 / 2022

O.S.No. 297 / 2022

Natha Prabhakar Rao - Petitoner/D.H.R

Vs

1. Ennamuri Rama Premanand - Respondent/J.D.R

Notice To Respondent / JDR

Ennamuri Rama Premanand,
S/o **Sri Ramulu,** D.No. 6-3-13 (1),
Saili Street, Stone Housepet, Nellore,
SPSR Nellore District.

పై నెంబరు పిటిషనరు డిక్రీ హోల్డర్ మీ మీద పై వారి కోర్టులో E.A.No.4/2024 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు ఇ.ఎ. పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే3-2-2025ది** కి వాయిదా ఉన్నది. ఆరోజు ఉదయం **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎస్.ఎం. సుభాని, బి.ఎస్‌సి., బి.ఎల్.,
పిటిషనరు / డిక్రీ హోల్డరు, నెల్లూరు.

పట్టాదారు పాసుపుస్తకం పోయినది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గుడ్లూరులోని రెడ్డిపాలెం నివాసి **వల్లంరెడ్డి మాధవరెడ్డి,** తండ్రి **మాలకొండారెడ్డి** కి చెందిన సర్వే నెంబర్ 6/2 702 ఖాతానెంబరు గల పొలం పాసుపుస్తకం పోయినది. అద్దె గృహము నుండి సామాను తరలిస్తుండగా పోయినది. ఎంత వెతికినా కనిపించలేదు. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
వల్లంరెడ్డి మాధవరెడ్డి, తండ్రి **మాలకొండా రెడ్డి,**
రెడ్డిపాలెం, గుడ్లూరు, నెల్లూరు జిల్లా,
సెల్ నెంబర్ : **9010442606**

వేలం ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గుడ్లూరు మండలం నాయుడుపాలెం గ్రామపంచాయతీ నందు గల పాత చెరువు మరియు కుంటి చెరువులలో చేపలు పెంచుకొనుటకు **తేది: 01-07-2024** నుండి **తేది: 30-06-2025** వరకు (ఒక సంవత్సర కాలము వరకు మాత్రమే) వేలం పాట జరుపబడును. **తేది: 04-01-2025** న **ఉదయం 11.00 గంటలకు** నాయుడుపాలెం గ్రామ సచివాలయంలో వేలం నిర్వహించబడును. వేలం పాటలో పాల్గొనదలచినవారు **రూ.5000/-** ధరావత్తు చెల్లించి పాల్గొనవచ్చును. వేలంలో పాల్గొన్న హెచ్చు పాట దారునకు చెరువులో చేపలు పెంచుకొనుటకు అనుమతించబడును. ఇతర వివరములకు నాయుడుపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

ఇట్లు
పి.రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి,
నాయుడుపాలెం గ్రామపంచాయతీ,
గుడ్లూరు మండలం,
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.

నివాళి అర్పిస్తున్న దృశ్యం

మాజీ ప్రధాని మృతికి నివాళి

ప్రజాశక్తి-కోవూరు: భారత దేశ ఆర్థిక సంస్కరణల ఆద్యుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణ దిన సంస్మరణ మన మధ్య లేకపోవడం తీరని లోటని కోవూరు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ షేక్ .సికిందర్ అన్నారు. కళాశాల ఆవరణలో శనివారం మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ ఎన్నెన్నో పదవులను చేపట్టారు. ఆయన చిత్రప టానికి పూల మాలేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు గౌస్ బాషా, ఎన్ ఎస్ఎస్ పిఒ శ్రీనివాసులు, కళాశాల సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు తపస్వి "గండికోట"

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: మాతృభాషపై మమకారం, శతక పద్య పోటీలకు శ్రీకారం, వచన కవితలతో

సాన్నిహిత్యంతో మూడు దశాబ్దాలకు పైగా సాహితీ సేవ చేస్తూ రేపటి తరానికి తెలుగు తరగకుండా వ ం ం ం ద ఁ ం క ఁ ం సాగుతున్న బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు గండికోట సుధీర్ కుమార్‌ను తెలుగు తపస్వి గా కీర్తించారు. శనివారం విజయవాడలో ప్రారంభమైన 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో భారత రక్షణ మంత్రిత్వ శాఖ ముఖ్య సలహాదారు జి.సతీష్ రెడ్డి ఆయనకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేసి సత్కరిం చారు. తెలుగు మహాసభలలో సత్కారం అందుకున్న గండికోటను ఎంఇఒ ఎం. దిలీప్ కుమార్, పి.వి.రత్నం, స్నేహితులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

అధికారిపై దాడిని ఖండిస్తూ నిరసన

ప్రజాశక్తి-విడవలూరు: అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జవహర్ బాబు పై జరిగిన దాడికి నిరసనగా శనివారం ఎంపీడీఓ నగేష్ కుమార్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాల యం, విడవలూరు లో అన్ని సచివాలయాలలో నిరసన ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.నగేష్ కుమారి మాట్లాడుతూ ఎంపీడీఓ పై దాడి అనేది చాలా హేయమైన చర్య అని నిందితులపై వెంటనే తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి బాధితున్ని పరామర్శించి నిందితులపై తగు చర్యలు గైకొంటామని హామీ ఇచ్చినందులకు కతజ్ఞతలు తెలిపారు.

31న పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈనెల 31నే పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీఓ నగేష్ కుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీలలో సచివాలయ సిబ్బంది ద్వారా 31వ తేదీ వృద్ధాప్య, వితంతు, వికలాంగు పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రమాదపుటంచున ప్రయాణం..!

-అధికారులపై సిపిఎం ఆగ్రహం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నిత్యం వాహనాలు రద్దీగా తిరిగే రహదారిపై ప్రయాణం అత్యంత ప్రమాదకరంగా మారింది. ఈ విషయంలో సంబంధిత శాఖ అధికారులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి పట్ల సిపిఎం ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఈ నేపథ్యంలో సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా ఆధ్వర్యంలో ప్రజలు శనివారం ఘటన స్థలి వద్ద ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని నరుకూరు వద్ద వారం రోజుల క్రితం నడి రోడ్డుపై పెద్ద గొయ్యి ప్రత్యక్షమైంది.రోడ్డు కింద వెళ్లే కల్వర్ట్ కుంగింది. దాంతో వాహనాల రాకపోకలకు ఈ రోడ్డుపై ప్రయాణం అత్యంత ప్రమాదభరితంగా మారింది. రోడ్డు మరమ్మతులు చేసే విషయంలో ఆర్అండ్‌బి శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం లో ఏమాత్రం ఆదమరిస్తే ప్రజలు ప్రాణాలు అంతే సంగతులన్నారు. ఈ రహదారి పై నిత్యం కొన్ని వందల మంది ప్రయాణికులు ప్రయాణాలు సాగిస్తుంటారని పేర్కొన్నారు. అత్యంత రద్దీగా ఉండే రహదారి బ్రిడ్జి కూలిపోయి పది రోజులు దాటిపోతున్నా అధికారులు అ టు వైపు కన్నెత్తి చూడకపోవడం విచారకరమని విమర్శించారు. బ్రిడ్జి సైడ్ వాల్ కూలిపోయి ప్రమాదకరం గా మారడంతో ఈ రహదారి పైన వచ్చిపోయే ప్రయాణి కులు నిత్యం ప్రమాదం అంచనా ప్రయాణాలు సాగించా ల్సిన దుస్థితి దాపురించ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పడుగుపాడు రైల్వే గూడ్స్ షెడ్డు ముఠా వర్కర్స్ యూనియన్ వేగూరు శంకరయ్య, నాసిన గోపి, అన్నం పరశురామయ్య, వేగూరు వెంకటేష్, కుడమల మధు, కుడుమల చిరంజీవి, వెలిచెర్ల రామచ ంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మధ్యలో గుంతపడిన దృశ్యం

విద్యుత్ ఛార్జీలపై ధర్నా చేసే హక్కులేదు..

ప్రజాశక్తి-కోవూరు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ ఛార్జీలు పెంచక పోయినప్పటికీ, పెంచారని ఆరోపిస్తూ శు క్రవారం వైసిపి రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందని టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి అన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. గత వైసిపి ప్రభుత్వం అనుమతించిన ట్రూ అప్ ఛార్జీలను మాత్రమే కూటమి ప్రభుత్వం వసూలు చేస్తుండగా కొత్తగా ఛార్జీలు పెంచారని జగన్ మోహన్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉంద న్నారు.2014 లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యే సమయానికి రాష్ట్రంలో దాదాపు 20 మిలీనియం యూనిట్లు విద్యుత్ కొరత ఉండగా చంద్రబాబు కృషితో ఆ లోటు పూడిందన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారం నుండి దిగి పోయే సమయానికి రాష్ట్రం విద్యుత్ రంగంలో మిగులు రాష్ట్రం గా ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాడు చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన విద్యుత్ సంస్కరణలు నేడు దేశం అంత అమలు అవుతున్నాయన్నారు.అది ఆయన గొప్ప తనం అన్నారు.అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసినట్లే విద్యుత్ వ్యవస్థను కూడా కూడా నిర్వీర్యం చేశారు.కమీషన్లకు కక్కుర్తి పడి అవసరం లేక పోయినా ఎక్కువ రేటుకు విద్యుత్ ను కొనుగోలు చేసి,ఆ భారాన్ని ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజల పై భారం మోపారన్నారు. జగన్ మోహన్ రెడ్డి చేసిన నిర్వాకం వలన ఒక్క యూనిట్ కూడా విద్యుత్ కొనుగోలు చేయకుండా హిందూజా పవర్ కి రూ.1200 కోట్లు చెల్లించాల్సి వచ్చిందన్నారు.అదే విధంగా ప్రభుత్వ రంగంలో ఉన్న ధర్మల్ స్టేషన్ లను ఉద్దేశ పూర్వకంగానే నిర్వీర్యం చేశారు. సిఎం గా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ,తన పాలనలో 9 సార్లు పెంచి ప్రజలపై రూ.36 వేల కోట్లు భారం మోపారన్నారు. విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేసి,తన పాలనలో ఎడా, పెడా ఛార్జీలు పెంచిన జగన్ మోహన్ రెడ్డి కి, నేడు కూటమి ప్రభుత్వం పెంచిందని ధర్నాలు చేసే నైతిక హక్కు లేదన్నారు

మాట్లాడుతున్న చేజర్ల వెంకటేశ్వర్లరెడ్డి

అవినీతి, అక్రమాలపై ప్రమాణానికి సిద్ధమా..

ప్రజాశక్తి-నెల్లూరు:సోమిరెడ్డికి డిసెంబర్ 11వ తేదీన తాను అవినీతికి పాల్పడలేదని కాణిపాకం వినాయకుని దగ్గర ప్రమాణం చేయమని ఛాలెంజ్ విసిరితే, నేటికీ పత్తాలేదని, తాను అవినీతి అక్రమాలకు పాల్పడలేదని కాణిపా కంలో ప్రమాణం చేసే దమ్ము సోమిరెడ్డికి ఉందా..? అని మరోసారి ప్రశ్నిస్తున్నా నంటూ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. శనివారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల పెంపునకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం పై చేసిన నిరసన కార్యక్రమం విజయవం తమైంద న్నారు.ఉమ్మడి జిల్లాలో పోరుబాట విజయవంతం కావడానికి సహకరించిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, ఇన్‌ఛార్జీ లకు, మరి ముఖ్యంగా జిల్లా ప్రజానీకానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. పోలీసులు నిర్భంధాలు, అధికారుల ఆంక్షలను ఎదుర్కొని, విద్యుత్ ఛార్జీల పెంపుపై వైసిపి పోరుబాటను విజయవంతం చేశామన్నారు. సోమిరెడ్డి అరబిందో వాళ్లకి ఫోన్ చేసి రూ.5 కోట్లు అడిగాడని, పొదలకూరులో లేఅవుట్లు వేసిన వారి దగ్గర డబ్బులు వసూలు చేశారని, విజిలెన్స్ విచారణ పేరుతో ఇరిగేషన్ అధికారులు నుంచి డబ్బులు డిమాండ్ చేయడం నిజం కాదా అని ప్రశ్నించారు. సోమిరెడ్డిపై విచారణ చేసినా.. వాట్సాప్ కాల్ లిస్ట్ బయట పెట్టినా.. అవినీతి అంతా బయటపడుతుందన్నారు. నిజంగా సోమిరెడ్డి నీతిమంతుడైతే, కాణిపాకంలో ప్రమాణం చేయమని చంద్రబాబైనా సోమిరెడ్డికి చెప్పాలన్నారు.అరబిందో వాళ్లు అవినీతిపరులైతే, వాళ్ల దగ్గర డబ్బులు కొట్టేయడానికి ప్లాన్ వేసిన సోమిరెడ్డి, తాను "దొంగలకు దొంగ" అని అంగీకరిస్తారా అని ప్రశ్నించారు. నీతిగా, నిజాయతీగా వ్యాపారాలు నిర్వహించే అరబిందో సంస్థపై సోమిరెడ్డి బ్లాక్ మెయిలింగ్ ఇకనైనా నిలిపివేస్తే మంచిదని హితవు పలికారు. సిఎం దగ్గర అపాయింట్‌మెంట్ కావాలని ఓ ప్రముఖుడు అడిగితే..100 గ్రాముల గోల్డ్ బిస్కెట్ సోమిరెడ్డికి సమర్పించారు. సోమిరెడ్డి సిఎం అపాయింట్ మెంట్ ఇప్పించాడన్న వార్త విస్తతంగా ప్రచారంలో ఉందన్నారు. ఉద్యోగుల బదిలీలు, మట్టి ఇసుక, గ్రావెల్, బూడిద, ఇరిగేషన్ పనులలో విచ్చలవిడి అవినీతి లాంటి సోమిరెడ్డి అక్రమాలపై మరోసారి మీడియా సమావేశంలో సవివరంగా వివరిస్తామని తెలిపారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాకాణి

గంజాయి, డ్రగ్స్ అమ్మకాలపై ఉక్కుపాధం

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలో గంజాయి, డ్రగ్స్ అమ్మకాలపై ఉక్కుపాదం మోపాలని, మాదకద్ర వ్యాలను గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశించారు. శనివారం నగరంలోని రూరల్ ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో నగర పోలీస్ అధికారులు, ఎక్సైజ్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కొంతమంది అక్రమార్కులు డబ్బుకు ఆశపడి గంజాయిని అక్రమంగా సరఫరా చేస్తున్నారని, ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు గంజాయి, నిషేధిత డ్రగ్స్ కారణంగా నేటి యువత భవిష్యత్ అంధకారంలో పడిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అన్ని కళాశాలల వద్ద పోలీసులు మఫ్టీలలో నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నగర డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాస్‌తో పాటు పలువురు సిఐలు ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

కోవూరులో రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-కోవూరు: గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ నిర్మలానంద బాబా తెలి పారు. మండలంలోని మోడే గుంట గ్రామ పంచాయతీలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పొలాలకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే ఈ సదస్సులను ఉపయోగి ంచుకుని వాటిని సకాలంలో పరిష్కరించు కోవాల న్నారు. తేలికపాటి రెవెన్యూపరమైన సమస్యలు ఉంటే వాటిని నిశితంగా పరిశీలించి అక్కడికక్కడే పరిష్క రించేలా తగు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి 5 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ మధుసూదన్‌రావు, ఆర్ఐ రాకేష్, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు శ్రీధర్ నాయుడు, దాసరి మురళి, గ్రామ సర్వేయర్లు., తదితరులు పాల్గొన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు తప్పనిసరి

ప్రజాశక్తి-కోవూరు :ప్రభుత్వం ద్వారా పింఛన్ తీసుకునే పెన్షన్‌దారులు తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికెట్లను ఫిబ్రవరి 28లోగా అందించేలా తగు చొరవ తీసుకో వాలని సబ్ ట్రెజరీ అధికారి కిరణ్‌కు మార్ తెలిపారు. కోవూరు లోని కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ జనవరి 1వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వరకు పింఛన్‌దారులకు ఈ అవకాశం కల్పించడం జరిగింద న్నారు. ఆ విధంగా లైఫ్ సర్టిఫికెట్లు అందజేస్తే వారికి పెన్షన్ ఆగకుండా కొనసాగుతుం దన్నారు. సర్టిఫికెట్ ఇవ్వకపోతే పింఛన్ ఆగిపోతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పింఛన్‌దారులు సకాలంలో సర్టిఫికెట్లు అందజేయాలన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు శ్రీ వీరంజనేయస్వామి దేవస్థానంలో శని త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏసీసీ కన్వెన్షన్ సెంటర్ అధినేత ఆనపల్లి అశోక్ రెడ్డి వారి సతీమణి సులోచనమ్మ జ్ఞాపకార్థం 150 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసే కార్యక్ర మాన్ని ఆలయ ప్రాంగణ ంలో శనివారం నిర్వహిం చారు. అంతకు ముందు ఆలయ ంలో ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజా చార్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్ర మంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దుప్పట్లు అందజేస్తున్నదృశ్యం